చెకుముకి సైన్స్ సంబురాల పోస్టర్ల ఆవిష్కరణ

కంఠేశ్వర్, అక్టోబర్ 26 : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బాలబాలికలకు విద్య, విజ్ఞానం, వికాసం కోసం నిర్వహించే చెకుముకి సైన్స్ సంబురాలు – 2024 పోస్టర్లను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు కలెక్టరేట్‌లో శనివారం ఆవిష్కరించారు. నవంబర్ 7న పాఠశాల స్థాయి, 21న మండల స్థాయి, 28న జిల్లాస్థాయిల్లో సైన్స్ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను డిసెంబర్ 14, 15, 16 తేదీల్లో ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి డాక్టర్ పులి జైపాల్, గౌరవ అధ్యక్షుడు బాస రాజేశ్వర్, ఉపాధ్యక్షులు శ్రీహరి ఆచార్య, తుక్కడి నారాయణ, కోశాధికారి పండరి, న్యాయవాదులు శంకర్, కృష్ణ పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

కంఠేశ్వర్, అక్టోబర్ 26 : ఖోఖో క్రీడాకారులకు రాజ్‌నగర్ బాయ్స్ యూత్ –నందిపేట్, జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు భూమా రెడ్డి, ఖోఖో టెక్నికల్ అఫీషియల్ నర్సింహులు క్రీడాదుస్తులను స్పాన్సర్ చేశారు. ఖోఖో అసోసియేషన్ జిల్లా చైర్మన్ బిల్లా అనిల్, అధ్యక్ష, కార్యదర్శులు భూమారెడ్డి, ఎండీ అతీఖుల్లా క్రీడాకారులకు దుస్తులను శనివారం పంపిణీ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈనెల 28 నుంచి 30 వరకు నిర్వహించే 43వ జూనియర్ బాలబాలికల పోటీల్లో జిల్లా జూనియర్ బాలుర, బాలికల జట్లు పాల్గొననున్నట్లు గీత కాన్వెంట్ స్కూల్ –నందిపేట్ కరస్పాండెంట్ సాగర్, ఎంజేపీ వైస్‌ప్రిన్సిపాల్ మురళి, ఖోఖో అసోసియేషన్ నిర్వహణ కార్యదర్శి నాగేశ్వర్‌రావు తెలిపారు.

30 వరకు అడ్మిషన్ల గడువు పొడిగింపు

ఖలీల్‌వాడి, అక్టోబర్ 26 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ, పీజీ అడ్మిషన్లు పొందేందుకు గడువును ఈనెల 30 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని, ఒరిజినల్, జిరాక్స్ కాపీలతో అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని కో–ఆర్డినేటర్ రంజిత పేర్కొన్నారు. డిగ్రీ మొదటి సంవత్సరం సెమిస్టర్ – 2 పరీక్షలు అక్టోబర్ 28 నుంచి ప్రారంభం కానున్నయని, హాల్‌టికెట్లు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 7382929612 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

పటాకుల దుకాణాల యజమానులు నిబంధనలు పాటించాలి

వినాయక్‌నగర్, అక్టోబర్ 26 : పటాకుల దుకాణాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకటరెడ్డి సూచించారు. నిజామాబాద్ సబ్‌డివిజన్ పరిధిలోని పటాకుల దుకాణాల నిర్వాహకులతో మూడోటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. దుకాణాల నిర్వాహకులు నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, లైసెన్స్ లేకుండా షాపులు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సదస్సులో వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి, నగర సీఐ శ్రీనివాస్‌రాజ్, నార్త్ రూరల్, డిచ్‌పల్లి, ధర్పల్లి సీఐలు సతీశ్‌కుమార్, మల్లేశ్, త్రీ టౌన్ ఎస్సై మహేశ్ పాల్గొన్నారు.

నిజామాబాద్ ఏసీపీ రాజావెంకటరెడ్డి

అవగాహన కల్పిస్తున్న ఏసీపీ రాజావెంకటరెడ్డి

పటాకుల దుకాణాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి : ఇన్‌చార్జి సీపీ

వినాయక్‌నగర్, అక్టోబర్ 26 : పటాకుల దుకాణాలు ఏర్పాటు చేయాలనుకునే వారు డివిజన్ స్థాయి పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలని ఇన్‌చార్జి సీపీ సింధూశర్మ శనివారం ఒక ప్రకటనలో సూచించారు. నివాసగృహాలకు దూరంగా దుకాణాలను ఏర్పాటు చేయాలని, షాపులకు మధ్య దూరం పాటించాలని, షాపుల వద్ద ఫైర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా, అనుమతి లేకుండా పటాకుల దుకాణాలు ఏర్పాటు చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. www.nizamabadpolice.in వెబ్‌సైట్ ద్వారా ఫారం డౌన్‌లోడ్ చేసుకొని, వివరాలను నమోదు చేసి ఏసీపీకి అందజేయాలని సూచించారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు పడకల్ విద్యార్థులు

జక్రాన్‌పల్లి, అక్టోబర్ 26 : ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో పడకల్ జడ్పీహెచ్ ఎస్ విద్యార్థిని శ్వేత (10వ తరగతి), కైలాస్ నాయక్ (ఇంటర్ మొదటి సంవత్సరం) ప్రతిభ చూపి, అండర్–17 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థులు ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు పెద్దపల్లి జిల్లా రామగుండంలో నిర్వహించే టోర్నమెంట్‌లో పాల్గొననున్నట్లు తెలిపారు. విద్యార్థులను హెచ్ఎం సురేందర్‌రెడ్డి, వీడీసీ సభ్యులు, ఉపాధ్యాయులు శనివారం అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులు

- పలు నిర్మాణాల కూల్చివేత

రుద్రూర్, అక్టోబర్ 26 : మండల పరిధిలో రోడ్డు విస్తరణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వర్ని నుంచి రుద్రూర్ వెళ్లే జాతీయ రహదారి ఎన్‌హెచ్–765డీ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా అక్బర్‌నగర్ గ్రామపరిధిలో రోడ్డు బౌండరీ వరకు ఉన్నట్లు అధికారులు గుర్తించిన ఇండ్లను శనివారం కూల్చివేశారు. రోడ్డు పక్కన ఉన్న వ్యవసాయ భూముల్లో గుర్తించిన బౌండరీవరకు మొరం వేసి, రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నారు.

'ప్రజావ్యతిరేకతతోనే బీజేపీకి తగ్గిన సీట్లు'

కంఠేశ్వర్, అక్టోబర్ 26 : ప్రజా వ్యతిరేకతతోనే కేంద్రంలో మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీజేపీకి సీట్లు తగ్గాయని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జ్యోతి అన్నారు. జిల్లాకేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో సీపీఎం 23వ జాతీయ మహాసభల ప్రారంభం సందర్భంగా మాట్లాడారు. దేశంలో ఆర్థిక, ఆహార సంక్షోభం ఏర్పడ్డదని, రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏవీ నెరవేరడం లేదన్నారు. అంతకుముందు ఎన్టీఆర్ చౌరస్తా నుంచి రాజీవ్‌గాంధీ ఆడిటోరియం వరకు ర్యాలీగా వెళ్లారు. సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు భాస్కర్, సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో వైద్యశిబిరాలు

జక్రాన్‌పల్లి/ డిచ్‌పల్లి, అక్టోబర్ 26 : జక్రాన్‌పల్లి మండలకేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతుండడంతో శిబిరం ఏర్పాటు చేసి, వైద్య పరీక్షలు నిర్వహించామని మండల వైద్యాధికారి రవీందర్ తెలిపారు. డిచ్‌పల్లి మండలంలోని సుద్దపల్లి, ధర్మారంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల/ పాఠశాలల్లో వైద్యశిబిరాలు నిర్వహించారు. కీటక జనిత వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరోగ్య విస్తీర్ణాధికారి శంకర్ అవగాహన కల్పించారు. తరగతి గదులు, పాఠశాల ఆవరణలో దోమ లార్వా నివారణ మందును స్ప్రే చేయించారు. కార్యక్రమాల్లో ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, వైద్యులు పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన

ఇందల్వాయి, అక్టోబర్ 26 : మండలంలోని మెగ్యానాయక్ తండా, చింతచెట్టుకింద తండాలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. బాలల పరిరక్షణ విభాగం అధ్యక్షుడు నాగవెల్లి బాబు, చైల్డ్ వెల్ఫేర్ కో–ఆర్డినేటర్ జ్యోత్స్నాదేవి హక్కులపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాల ద్వారా కలిగే అనర్థాలు, తల్లిదండ్రులు లేని పిల్లలకు వసతి, సుకన్య సమృద్ధి యోజన తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాలల హక్కులకు భంగం వాటిల్లితే 1098కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ బీక్‌సింగ్, ఐసీడీఎస్, అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు 'విజయ్' విద్యార్థిని

ఖలీల్‌వాడి, అక్టోబర్ 26 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో జిల్లాకేంద్రంలోని విజయ్ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న జునేరా హుస్సేన్ అండర్–17 విభాగంలో ప్రతిభ చూపింది. బంగారు పతకాన్ని సాధించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ ప్రభాదేవి తెలిపారు. విద్యార్థినిని శనివారం స్కూల్ వ్యవస్థాపకురాలు డాక్టర్ అమ్మలలత, ఉపాధ్యాయులు అభినందించారు.

మాదకద్రవ్యాల నియంత్రణకు కృషిచేయాలి

వినాయక్‌నగర్, అక్టోబర్ 26 : యువతలో మాదకద్రవ్యాల వినియోగం పెరిగిందని, వీటి నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఆర్‌పీఎఫ్ (రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్) అధికారి సుబ్బారెడ్డి అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం ద్వారా కలిగే అనర్థాలను వివరించే కరపత్రాలను నగరంలోని రైల్వేస్టేషన్‌లో శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ అధికారి రసూల్ బీ, ఆర్‌ఫీఎఫ్ ఎస్సైలు ప్రవీణ్, హరిబాబు, రైల్వే ఎస్సై సాయి రెడ్డి, డీసీపీవో చైతన్య, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న అధికారులు

'బోనస్ ఎగవేతకే ధాన్యం కొనుగోళ్లలో జాప్యం'

సమావేశంలో మాట్లాడుతున్న ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య

డిచ్‌పల్లి, అక్టోబర్ 26 : కొనుగోలు కేంద్రాల కోసం రైతులు ఎదురుచూస్తున్నా ప్రభుత్వం ఎందుకు ప్రారంభించడం లేదని, బోనస్ ఎగవేతకోసమేనా అని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య ప్రశ్నించారు. మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు పంటలను కోసి, ధాన్యం ఆరబెడుతున్నా... కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించక, ప్రారంభించినా ఒక్క గింజను కూడా కొనుగోలు చేపట్టక ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సీజన్‌లోనైనా బోనస్ వస్తదో రాదోనని రైతులు ఆందోళన చెందుతున్నారని, కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు దేవస్వామి, గంగాధర్, బి.గంగాధర్, బుచ్చన్న పాల్గొన్నారు.

పెరటికోళ్ల పెంపకం యూనిట్ ప్రారంభం

యూనిట్‌ను ప్రారంభిస్తున్న డీఆర్డీవో సాయాగౌడ్

డిచ్‌పల్లి, అక్టోబర్ 26 : మండలంలోని ధర్మారంలో మహిళాశక్తి కార్యక్రమంలో భాగంగా పెరటికోళ్ల (నాటుకోళ్లు) పెంపకం యూనిట్‌ను డీఆర్డీవో సాయాగౌడ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ.. నాటుకోళ్ల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై లబ్ధిదారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏపీఎం రజిత, సీసీలు రవీందర్, రజితారెడ్డి, నాగరాజు, మారుతి తదితరులు పాల్గొన్నారు.

టీయూలో ఇంటర్ కాలేజీ కబడ్డీ ఎంపిక పోటీలు

డిచ్‌పల్లి, అక్టోబర్ 26 : టీయూలో వీసీ ఆచార్య యాదగిరి రావు ఆదేశాల మేరకు ఇంటర్ కాలేజీ కబడ్డీ మెన్ ఎంపిక పోటీలను శనివారం నిర్వమించారు. ఉమ్మడి జిల్లా నుంచి సుమారు 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారని వర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ బాలకిషన్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 20 నుంచి నవంబర్ 4వ తేదీ వరకు చెన్నైలో నిర్వహించే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొంటారని తెలిపారు. వివిధ కళాశాలల పీడీలు డాక్టర్ బాలమణి, డాక్టర్ కుమారస్వామి, ప్రశాంత్, బుచ్చన్న, కళాశాలల ఇన్‌చార్జిలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

డిప్యూటీ వార్డెన్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

చందూర్, అక్టోబర్ 26 : చందూర్ మైనారిటీ గురుకుల పాఠశాలలో డిప్యూటీ వార్డెన్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నరేశ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్నవారు ఈనెల 30 లోగా పాఠశాలలో నేరుగా దరఖాస్తులను అందజేయాలని, మరిన్ని వివరాల కోసం 7995057913 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

చెరువులు, కుంటల్లో చేపపిల్లల విడుదల

ధర్పల్లి, అక్టోబర్ 26 : మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న 35 చెరువులు, కుంటల్లో 5 లక్షల 39 వేల 535 చేప పిల్లలను విడుదల చేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్ తెలిపారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లలను మండలానికి తీసుకరాగా.. మండలంలోని 11 గ్రామాలకు సంబంధించి 35 చెరువుల్లో చేపపిల్లలను వేసేందుకు గంగపుత్రులకు అందజేశారు. అనంతరం మండలకేంద్రంలోని పెద్ద చెరువులో 84 వేల 300 చేపపిల్లలను ఎంపీడీవో బాల కృష్ణ, మత్స్యశాఖ ఫీల్డ్ అధికారి సంజీవ్, అధికారులు వదిలారు.

సంక్షిప్తంగా..

- **ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి -** కంఠేశ్వర్, అక్టోబర్ 26 : నుడా పరిధిలోని లేఅవుట్ లేని పాట్ల యజమానులు ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలని నుడాచైర్మన్ కేశ వేణు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2020లో ఎల్ఆర్ఎస్ కోసం రూ.1000 కట్టిన 4,511 మంది ప్లాట్ యజమానులు రెగ్యులరైజ్ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని పేర్కొన్నారు.
- **సీజీజీపై అవగాహన -** ధర్పల్లి, అక్టోబర్ 26 : మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సీజీజీ (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్), బీజీలాక్‌లో ఆన్‌లైన్ ద్వారా ధ్రువీకరణ పత్రాలను భద్రపర్చుకునే విధానంపై సీజీజీ కో–ఆర్డినేటర్ రాంచందర్ శనివారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీరాం, అధ్యాపకులు పద్మ, నిహారిక పాల్గొన్నారు.
- **ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని వినతి -** ఇందల్వాయి, అక్టోబర్ 26 : ధాన్యం కొనుగోలుకేంద్రాలను ప్రారంభించాలని తహసీల్దార్ వెంకట్‌రావుకు బీజేపీ మండల నాయకులు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. నెలరోజుల క్రితం పరికోతలు ప్రారంభమైనా కొనుగోళ్ల విషయంలో పట్టించుకోవడం లేదని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందజేయాలని కోరారు.
- **హిందూ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా** – కోటగిరి (పొతంగల్), అక్టోబర్ 26 : హిందూ ఆలయాలను ధ్వంసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కోటగిరి తహసీల్ కార్యాలయం ఎదుట హిందూ సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఆందోళన చేపట్టారు. అనంతరం తహసీల్దార్ గంగాధర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కోటగిరిలో ప్రశాంతంగా బంద్ పాటించారు.
- **పట్టభద్రులు ఓటు హక్కుకోసం నమోదు చేసుకోవాలి-** చందూర్, అక్టోబర్ 25 : పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో నీలావతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ కేంద్రాల్లో వచ్చే నెల 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.
- **జీవాలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు -** రుద్రూర్, అక్టోబర్ 26 : మండలంలోని కొండాపూర్‌లో జీవాలకు శనివారం డాక్టర్ సంతోష్ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. 48 జీవాలకు టీకాలు వేసినట్లు తెలిపారు.
- **మొబైల్‌ఫోన్ల అప్పగింత -** వినాయక్‌నగర్, అక్టోబర్ 26 : వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌పరిధిలో ఇటీవల సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రూ. 2 లక్షల విలువ చేసే 20 సెల్‌ఫోన్లను రికవరీ చేసి, బాధితులకు ఎస్‌హెచ్‌వో రఘుపతి శనివారం అందజేశారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థినుల ఎంపిక

అపర్ణ

లావణ్య

బాల్కొండ/ ఆర్మూర్ టౌన్, అక్టోబర్ 26 : నందిపేట్‌లో ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి ఖోఖో పోటీల్లో (అండర్–19) బాల్కొండ మోడల్ స్కూల్ విద్యార్థిని బి. అపర్ణ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పీడీ ముత్తెన్న, ఉపాధ్యాయ బృందం శనివారం అభినందించారు. ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని లావణ్య రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం రవీందర్ శనివారం తెలిపారు. ఈ నెల 28 నుంచి 30 వరకు మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొంటుందని పేర్కొన్నారు.

ఎడపల్లి తహసీల్ ఆఫీస్ తనిఖీ

రికార్డులను పరిశీలిస్తున్న బోధన్ సబ్ కలెక్టర్

ఎడపల్లి, అక్టోబర్ 26: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. కార్యాలయ సిబ్బందితో పలు అంశాలపై మాట్లాడారు. సమయ పాలన పాటించాలని, పనులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సబ్ కలెక్టర్ వెంట డీటీ అనూష, ఆర్ఐ వినోద్, సర్వేయర్ రమేశ్, రఘు, జయప్రకాశ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★ ఉత్తర తిరుపతిక్షేత్రం గంగాస్థాన్–II నిజామాబాద్ కళ్యాణ మండపంలో 1) మేనేజర్‌గా Male అర్హత: డిగ్రీ, సాలరీ 15,000/–Month మరియు 2) ఎలక్ట్రిషన్ కంప్లంబర్ (అర్హత: డిప్లమా ఎలక్ట్రిషన్, సాలరీ 14,000/–Month ఆసక్తిగలవారు. ఆధార్, ఫోటో, స్టడీ సర్టిఫికేట్స్‌తో క్రింది అడ్రసుకి సంప్రదించండి. అనఘా షాపింగ్‌మాల్, ఆర్.పి.రోడ్, నిజామాబాద్.

NTZ-334492

WANTED

★ Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.

NT-339365-All

PASSPORT LOST

★ I, VEERAVALLY HEMANTH KUMAR S/o. VEERAVALLY NAGA SATYANARAYANA R/o. H.No.12-12, Gouds colony, Khanapur Village, Dist. Nizamabad, T.G., I Lost my Original Passport No.K3646922 Date of Issue 18-06-2012 Date of Expiry 17-06-2022 Place of Issue Hyderabad. It was misplaced on 22-10-2024 while the travelling by bike from my house gouds colony to Bypass Road Kanteshwar, Nizamabad. I am unable to trace so can found it please Call: 9866677756

NTZ-334778

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ 4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే "పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/- ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే GST వర్తించును సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివరించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

మోర్తాడ్, అక్టోబర్ 26 : కమ్మర్‌పల్లి మండలం కోనాసముందర్ గ్రామానికి చెందిన ఇబ్రహీంపట్నం భూమేశ్వర్ ఉపాధి కోసం గల్ఫ్‌కు వెళ్లి అక్కడ జరిగిన ప్రమాదంలో కోమాలోకి వెళ్లి మృతిచెందాడు. భూమేశ్వర్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని శనివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పరామర్శించారు. వారి బీద స్థితికి చలించిపోయిన ఎమ్మెల్యే వెంటనే రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందించారు. వితంతు పింఛన్, ఇందిరమ్మ ఇల్లు, గల్ఫ్ ఎక్స్‌గ్రేషియా అందేలా చూడాలని ఆర్ఐ శరత్‌కుమార్‌ను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ ప్రకాశ్, రాజు, శేఖర్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబీకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

సంక్షిప్తంగా..

గ్రామంలో జ్వర సర్వే: ఆర్మూర్‌టౌన్, అక్టోబర్26: మండలంలోని పిప్రి గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం ఆధ్వర్యంలో శనివారం జ్వర సర్వే నిర్వహించినట్లు దేగాం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ దినేశ్ తెలిపారు. ప్రజలు సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆరోగ్య కార్యకర్తలు సంతోష్, తిరుమల, సుజాత, నరేంద్ర, రఫీక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన, రంగోళి పోటీలు: ఆర్మూర్‌టౌన్,అక్టోబర్26: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ పై ఛాయచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ధర్మా నాయక్ శనివారం తెలిపారు. ఈ నెల 28న నిర్వహించనున్న ఫొటో ఎగ్జిబిషన్‌లో బహుమతులను అందజేస్తామని తెలిపారు. ప్రిన్సిపాల్ వేణు గోపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సప్లిమెంటరీ ఫీడింగ్‌పై శిక్షణ: మాక్లూర్, అక్టోబర్ 26 : మాక్లూర్ మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, సూపర్‌వైజర్లకు 'సప్లిమెంటరీ ఫీడింగ్'(పర్యవేక్షణతో కూడిన అనుబంధం పోషకాహారం)పై శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిచ్‌పల్లి ప్రాజెక్టు సీడీపీవో స్వర్ణలత ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

విద్యార్థులకు టై బెల్టుల వితరణ: నవీపేట,అక్టోబర్ 26: మండలంలోని నిజాంపూర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్ అదే పాఠశాలలోని పేద విద్యార్థులకు తన సొంత ఖర్చులతో టై, బెల్టులను శనివారం అందజేశారు. సదరు ఉపాధ్యాయుడిని మాజీ సర్పంచ్ రమేశ్ అభినందించారు. హెచ్ఎం మురళి పాల్గొన్నారు.

ఎస్సారెస్పీకి కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

మోర్తాడ్, అక్టోబర్ 26: ఎస్సారెస్పీకి ఎగువ నుంచి ఇన్‌ఫ్లో కొనసాగుతున్నది. శనివారం ప్రాజెక్ట్‌లోకి 14,454క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 1091అడుగులు(80.5టీఎంసీలు)కాగా, ప్రస్తుతం ప్రాజెక్ట్‌లో 1091అడుగులు(80.501టీఎంసీలు) నీటినిల్వ ఉన్నది.

యువకుడిపై కేసు నమోదు

శక్కర్‌నగర్, అక్టోబర్ 26: దాడి కేసులో సాయికుమార్ అనే యువకుడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ వెంకట నారాయణ తెలిపారు. ఈ నెల 25న రాత్రి ఓ ఫంక్షన్‌హాల్లో కొనసాగుతున్న విందులో సాయికుమార్ వీడియోలు తీస్తు